www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 349 ISSUE : 349 | శనివారం, 16 మే, 2026 SATURDAY, MAY 16, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు



2 లో..

# పెట్రో వడ్డన షురూ

**లీటరు పెట్రోల్‌పై రూ.3.39 పెరిగి రూ.110.89**

**డీజిల్‌పై రూ.3.26 పెరిగి రూ.98.96కు చేరిక**

- లీటరుకు రూ.3 చొప్పున.. నాలుగేళ్ల తర్వాత పెరిగిన ధర
- కిలోకు రూ.2 పెరిగిన సీఎన్‌జీ
- అయినా తీవ్ర నష్టం: కంపెనీలు
- ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం
- ప్రధాని మోదీ తప్పునకు ప్రజల మూల్యం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మే 15: దేశవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచారు. చమురు కంపెనీలు లీటరుకు రూ.3 చొప్పున ధరలను పెంచాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయి. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చమురు కంపెనీలు పేర్కొన్నాయి. ఢిల్లీలో లీటరు పెట్రోలు ధర రూ.94.77 ఉండగా అది రూ.97.77కు చేరింది. డీజిల్ ధర 87.67 ఉండగా రూ.90.67కు పెరిగింది. వివిధ రాష్ట్రాలు వసూలు చేస్తున్న వ్యాట్ ఆధారంగా ధరలు మారతాయి. దీని ప్రకారం తెలంగాణలో లీటరు పెట్రోలుపై రూ.3.39; డీజిలుపై రూ. 3.26 పెరగనున్నాయి. ఫలితంగా, ఇప్పటి వరకూ లీటరు పెట్రోలు రూ.107.50 ఉన్న ధర తాజాగా రూ.110.89కి; రూ.95.70 ఉన్న లీటరు డీజిల్ ధర రూ.98.96కు చేరింది. అలాగే, విజయవాడలో రూ.109.76 ఉన్న లీటరు పెట్రోలు ధర మిగతా 2లో..







## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

# నిరంతర ప్రక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే15: పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీ కని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమా చార పౌరసంబంధాల శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరం తరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నా రు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబా నికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వ ని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జి ల్లా మంత్రులు, మిగతా 2లో..

# 2029లో రాహుల్‌ను ప్రధానిని చేస్తా

**2034 వరకు ముఖ్యమంత్రిగా ఉంటా**

- ఆ తర్వాత రాహుల్ ఇచ్చే కుర్చీలో కూర్చుంటా
- కేంద్రంతో కలిసి రమ్మని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధాని కోరారు
- మైకుల ముందే మాట్లాడుకున్నాం.. రహస్యమేమీ లేదు
- దేశంలో రేవంత్‌కు డిమాండ్ ఉంది.. రాష్ట్ర ప్రజలకిది గౌరవం
- గాంధీ కుటుంబంతో చొరవ ఉన్నా.. గీత దాటి ప్రవర్తించను
- అందర్నీ మెప్పించలేం.. 75శాతం మంది ఆమోదిస్తే చాలు: సీఎం
- బండి సంజయ్.. తన కుమారుడ్ని పోలీసులకు అప్పగించాలి
- సాయం చేయాలనుకుంటే పోక్సో కేసు పెట్టం కదా!: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య )-మే 15: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని వచ్చే ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేస్తానని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూట మి నుంచి ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌గాంధీ పేరును ముందుగా ప్రకటించి.. తరువాత కూ టమి పార్టీలను ఒప్పిస్తామని తెలిపారు. కూట మి తరఫున ఒక పాలసీ డాక్యుమెంట్‌ను తీసు కొచ్చి.. తీర్పు ఇవ్వాల్సిందిగా ప్రజలను కోర తామన్నారు. ఇక తెలంగాణలో ప్రజలు 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని అన్నారు. తాను 2034 వరకు ముఖ్యమంత్రి గా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తానని, తరువాత సీఎం పదవిని వదిలేసి.. తర్వాతి తరానికి అవకాశం ఇస్తానని చెప్పారు. ఆపై రాహుల్‌గాంధీ ఇచ్చిన కుర్చీలో కూర్చుంటా నని, దేశానికి సేవలందిస్తూ.. తన అనుభవా న్ని దేశం కోసం పంచుతానని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి శుక్రవారం హైదరాబా ద్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. గత పదేళ్లలో రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలను పట్టాలెక్కించాల్సిన బాధ్యత తనపై ఉందన్నా రు. ప్రతి 15 రోజులకోసారి జిల్లా పర్యటనల కు వెళ్తున్నామని, నిధుల సమీకరణకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. తాను జడ్పీటీసీగా ఉన్నప్పుడు ఏ ఇంట్లో ఉన్నా నో.. ముఖ్యమంత్రి అయ్యాకా అదే ఇంట్లో ఉంటున్నానని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకే నామినేటెడ్ పోస్టులు ఇస్తున్నామ ని తెలిపారు. చాకలి ఐలమ్మ కుటుంబం, శ్రీకాంతాచారి కుటుంబం, కోదండరాం, ఆక నూరి మురళి.. ఇలా అందరినీ గుర్తుపెట్టు కుని పదవులు ఇచ్చామన్నారు. ఎవరు అడ్డొ చ్చినా మూసీ మిగతా 2లో..

# జూన్ 21న మళ్లీ నీట్




- రీఎగ్జామినేషన్ షెడ్యూల్ ఖరారు
- 14నాటికి అడ్మిట్ కార్డులు
- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ/చెన్నై, మే 15: ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో రద్దయిన వైద్య విద్య ప్రవేశపరీక్ష నీట్-యూజీని మళ్లీ నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) షెడ్యూల్ ఖరారు చేసింది. దీనికి సంబంధించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. జూన్ 21న రీఎగ్జామినేషన్ ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్షను వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో (కంప్యూటర్ ఆధారిత సీబీటీ విధానం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నీట్ యూజీ పరీక్షకు సంబంధించి అక్రమాల ఆరోపణల నేపథ్యంలో సంస్కరణల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ టయన తెలిపారు. పరీక్షను తిరిగి నిర్వహించడంపై గురువారం సాయంత్రం ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఆ తర్వాత పరీక్ష నిర్వహణ కొత్త తేదీని శుక్రవారం ప్రకటించారు. ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ.. రీఎగ్జామినేషన్‌లో అభ్యర్థులకు 15 నిమిషాల అదనపు సమయం ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 21న మధ్యాహ్నం మిగతా 2లో..

## క్యాన్సర్ ఆస్పత్రులను విస్తరిస్తాం

- రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న చోటల్లా ఆస్పత్రులు: సీఎం రేవంత్
- సీఎంను కలిసిన నోరి దత్తాత్రేయుడు
- 'క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ' అందజేత

## నేడు ఢిల్లీకి..

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా అక్కడ కాంగ్రెస్ అగ్రనేతలను కలవనున్నారు. అలాగే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కుమార్తె మిగతా 2లో..



**భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు**

- త్రాగు నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి
- నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
- 'మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- అడ్వాన్స్‌డ్ విడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- దేశ అభివృద్ధిలో ఇక ఏపి కీలక భూమి అన్న చంద్రబాబు



పుట్టపర్తి, (వార్త వేదిక సూర్య) మే15: దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ విడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

- రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి
- పుట్టపర్తి పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

2 లో..




## మే 26నే కేరళ తీరానికి నైరుతి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే15: వడగాలులు, ఒక్క పూతతో ఉక్కిరి బిక్కిరికి లోనవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇది శుభవార్త. తీవ్ర ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఒక శుభవార్త చెప్పింది. ఈసారి 5 రోజుల ముందే రుతుపవనాలు తెలుగు ప్రజలను పలకరింపనున్నాయి. ఇందుకు సంబంధించిన ఈమాట అందిస్తున్న వివరాలు..

**తెలుగు ప్రజలకు ఇక ఉపశమనం..**

ఎండ తీవ్రతతో అల్లాడుతున్న దేశ ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) చల్లని కబురు వినిపించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే భారత్‌ను పలకరించనున్నాయి. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 349 వార్త వేదిక సూర్య శనివారం, 16 మే, 2026

## దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పుట్ట పర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిల వనుం దని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్డ్ విడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమా నాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్ష ణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైట ర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ‌ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ప్లాం‘లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒక ప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ. ఒకానోక దశలో అనం తపురం ఎడారిగా మారిపోయింది. రాయలసీమ రూపు రేఖలు పూర్తిగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌ది. సీమకు నీళ్లు తీసుకురావాలి, ప్రజల జీవితాలను మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్: రాజ్‌నాథ్ సింగ్

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవ సాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమా నాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్ల తో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి ‘ కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు.

## చల్లని కబురు..!

(మొదటి పేజీ తరువాయి)

మే 26నే కేరళ తీరాన్ని తాకనున్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళకు వస్తుంటాయి, కానీ ఈసారి ఐదు రోజుల ముందే రానున్నాయి. రుతుపవనాల మొదటి దశ అయిన జూన్ నుండి జూలై ప్రారంభం వరకు దేశవ్యాప్తంగా స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావర ణ సంస్థలు అంచనా వేశాయి. ముందస్తు రాక సంతోషాన్నిస్తు న్నా, మరోవైపు ఎల్‌నినో భయాలు వాతావరణ శాఖను ఆందో ళనకు గురిచేస్తున్నాయి. తూ ర్పు, మధ్య పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల ఎల్‌నినో ప్రారంభమైం దని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వర కు తటస్థంగా ఉన్న పరిస్థితులు, తాజాగా ఎల్‌నినోగా మారా యని.. ఇది మే నుంచి 2027 జనవరి వరకు కొనసాగే అవ కాశం ఉందని తెలిపింది. దీని ప్రభావం వల్ల ఆగస్టు, సెప్టెం బర్ నెలల్లో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతం తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే15:

భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సవిక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారు దల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా‘టం‘మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్య తంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవ గాహన కలిగించెం దుకు అధికారులు చొరవ చూపాలని ఆయ న సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడ డంతో పాటు వృధాగా పోయే నీటిని నియంత్రించేందుకు పకడ్బం దీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.

# 2029లో రాహుల్‌ను ప్రధానిని చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్షాళన ఆగదని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకుంటే ఏ కీలుకు ఆ కీలు తీస్తామని హెచ్చరించారు.

**ఆనాటి సీఎం కేంద్రంతో కలిసి పనిచేయలేదు..**

ప్రధానిగా మోదీ, తెలంగాణ సీఎంగా తాను అధికారిక కార్యక్రమంలోనే మాట్లాడుకున్నామని రేవంత్ అన్నారు. ఆనాటి సీఎం కేసీఆర్ ఏనాడూ కేంద్రంతో కలిసి పనిచేయలేదన్నారు. నిధుల కోసం తమతో కలిసిరావాలని ప్రధాని మోదీ అన్నారని, ప్రభుత్వాల సహకారం గురించి మాత్రమే చర్చ జరిగిందని తెలిపారు. కేంద్రంతో కలిసి రావాల్సిం దిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధాని కోరారని చెప్పారు. రాజకీయాల్లో తన కమిట్‌మెంట్ గురించి ప్రధానికి తెలుసునన్నారు. తామిద్దరం మైకుల ముందే మాట్లా డుకున్నామని, తమ మధ్య రహస్యమేమీ లేదని స్పష్టం చేశారు. దేశంలో రేవంత్‌రెడ్డికి డిమాండ్ ఉందని, ఇది తెలంగాణ ప్రజలకు గౌరవ మని చెప్పారు. తాను రాహుల్‌గాంధీ నాయకత్వం లో పనిచేస్తానన్నారు. సోనియా గాంధీ లేకపోతే వెయ్యేళ్లు అయినా తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరినప్పుడు పార్టీ అధికారంలో లేదని గుర్తు చేశారు. తన మనసుకు నచ్చినట్లు చేస్తాను తప్ప.. అవకాశవాదిగా మారన న్నారు. నిబద్ధతతో పార్టీలో చేరడం వల్లే గాంధీ కుటుంబం అవకాశం ఇచ్చిందన్నారు. ఆ కుటుం బంతో తనకు చొరవ ఉందని, అయినా.. గీత దాటి ప్రవర్తించనని స్పష్టం చేశారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని, ఆ పార్టీ అధినేత చంద్రబాబును ఇప్పటికీ గౌరవిస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉన్నా.. ప్రధాని కావాలన్న లక్ష్యం లేదన్నారు. వికారాబాద్‌లో జరిగిన సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రధాని పదవి తీసుకోవాలని ప్రతిపాదన చేశానని రేవంత్ చెప్పారు.

**నిర్ణయాల్లో స్పష్టత ఉంటే పాజిటివ్ ఎనర్జీ..**

కొందరు ఇతరుల వద్ద అధికారం ఉంటే..



దానిని దూరం చేయడానికి ప్రయత్నిస్తారని సీఎం రేవంత్ అన్నారు. అయితే అది జరగకపోతే మనిషిని కుంగదీస్తుందని, దాని వల్ల బలహీనమైపోతారని చెప్పారు. ప్రజాప్రతినిధిగా తన ఆలోచనల్లో స్పష్టత ఉంటుందన్నారు. “నా ఆలోచనపై కొందరికి భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. అందరినీ మెప్పించలేం. వంద శాతం ప్రజలను మెప్పించాలని కోరుకుంటే మనకు అసంతృప్తి వస్తుంది. 60 నుంచి 75 శాతం మంది మన ఆలోచనల్ని ఆమోదిస్తే దానిని అతిపెద్ద విజయంగా చెప్పుకోవచ్చు. మనకు అడ్డొచ్చిన వారిని తొలగించాలని చూస్తే.. పాజిటివ్ ఎనర్జీ అంతా అటే పోతుంది” అని రేవంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజలు, పార్టీలు శాశ్వతం అని, ప్రభుత్వాలే మారుతుంటాయని అన్నారు. ప్రభుత్వాలు ఏర్పాటయ్యాక తాత్కాలిక సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికలు వేసుకుంటాయని, దీర్ఘకాలిక విజన్ లేకుండా పోతుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒక ప్రణాళిక, భవిష్యత్తు పట్ల స్పష్టత ఉండాలని, కానీ.. దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రానికీ పూర్తి స్థాయి ప్రణాళిక లేదని వ్యాఖ్యానించారు. తాను ముఖ్యమంత్రి అయ్యేవరకు 17 ఏళ్లపాటు ప్రతిపక్షంలోనే ఉన్నానని, ప్రజా సమస్యలపైఅవగాహన ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి మేధావులు, కార్పొరేట్ దిగ్గజాలను తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములను చేశామని వివరించారు. తన భవిష్యత్తును ప్రజలు నిర్ణయిస్తారు తప్ప.. ప్రతిపక్షం వాళ్లు కాదన్నారు.

**రియల్ ఎస్టేట్ ఆదాయం తగ్గలేదు..**

ప్రపంచ వ్యాప్తంగా రకరకాల కారణాలతో రియల్ ఎస్టేట్ గ్రోత్ తగ్గిందని సీఎం అన్నారు. 2021 నుంచి ఏడేళ్లు తీసుకుంటే.. గతం కంటే ఆదాయం పెరిగింది తప్ప.. ఎక్కడా తగ్గలేదన్నారు. కొంత మంది సోషల్ మీడియాలో పెట్టుబడి పెట్టి.. వాళ్లే రాసి.. వాళ్లే చూసి.. వాళ్లే సంతోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. వాళ్లు భ్రమల్లో ఉన్నారని, తాను వాస్తవంలో ఉంటానని చెప్పారు. ముఖ్యమంత్రి పదవి వారసత్వంగా వస్తుందని కొందరు కలలు కన్నారని వ్యాఖ్యానించారు. తన కోసం ఏదీ చేయనని, తన జీవితం చాలా సౌకర్యంగా ఉందని, వందశాతం సంతృప్తితో ఉన్నానని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం ఏదైనా చేయాలన్నదే తన ఆలోచన అన్నారు. బుర్రలేని వాళ్లు టెండర్లు, కాంట్రాక్టులు మాత్రమే చూస్తారని, టెండర్లు ఇచ్చి కమీషన్లు తీసుకునేవారి ఆలోచన వేరే ఉంటుందని వ్యాఖ్యానించారు. తన వద్దకు వచ్చి, ‘నీకు ఇంత ఇస్తాం.. పని చేయి’ అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేదన్నారు. రోజూ 18 గంటలు అధికారులతో సమీక్షలు చేస్తున్నానని, గత సీఎం 3 నెలలకోసారి సమీక్ష చేసేవారని తెలిపారు.

**క్యాన్సర్ ఆస్పత్రులను విస్తరిస్తాం**

రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న చోటల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. క్యాన్సర్ చికిత్సను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ఇతర చోట్లకు విస్తరిస్తామన్నారు. శుక్రవారం ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుడు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ‘క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ’ను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదిక అందజేసిన నోరి దత్తాత్రేయుడిని సీఎం అభినందించారు. క్యాన్సర్‌పై పోరాటంలో ప్రభుత్వానికి ఈ అట్లాస్ ఉపకరిస్తుందన్నారు. ఈ నివేదిక ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, దాని విస్తరణకు కారణాలను అన్వేషించే అవకాశం లభిస్తుందని చెప్పారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థంగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఢిల్లీకి పయనం**

వివాహానికి కూడా సీఎం హాజరుకానున్నారు. ఇక ఈనెల 18న కేరళం ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారానికి కూడా ఆయన హాజరయ్యే అవకాశాలున్నాయి. మరోవైపు.. పొదుపు చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ తన కాన్వాయ్‌ను నాలుగు వాహనాలకు తగ్గించుకున్నారు. శుక్రవారం పలుచోట్ల కార్యక్రమాలకు హాజరైన ఆయన నాలుగు వాహనాల కాన్వాయ్‌తో ప్రయాణం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సవిక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు



తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ, ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. Vఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యనిట్‌గా తీసుకుని , లబ్దిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సవిప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. Sష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే15:

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక’లో భాగంగా మే 18నుంచి 23వరకు తెలంగాణ వ్యా ప్తంగా పర్యాటక వారోత్సవాలను నిర్వ హించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారా వు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక బ్రోచర్‌ను శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యా టక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయ క్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మ్యజి యం దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 18న హైదరాబాద్‌లోని స్టేట్ మ్యజియం లో మంత్రి జూపల్లి ఈ పర్యాటక వారో త్సవాలను మధ్యాహ్నం ఘనంగా ప్రా రంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడు తూ.. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపం చానికి చాటిచెప్పేందుకు ఈ వారోత్సవా లు దోహదపడతాయని పేర్కొన్నారు. రా ష్ట్రంలోని చారిత్రక వారసత్వ సంపద, సంస్కృతి, ఎకో‘టూరిజం ప్రదేశాలను ప్ర మోట్ చేయడంతో పాటు, పర్యాటక రం గం ద్వారా లభించే ఉపాధి అవకాశాల పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

# పెట్రోల్, డీజిల్‌పై వడ్డన షురూ

(మొదటి పేజీ తరువాయి)

113.03 (పెంపు 3.29) రూపాయలకు చేరగా.. రూ.97.07 ఉన్న లీటరు డీజిల్ ధర రూ.100.22కు పెరిగింది. ఇక, సీఎన్‌జీ ధర కూడా కిలోకు రూ.2 చొప్పున పెరిగింది. ఢిల్లీలో కేజీ సీఎన్‌జీ రూ.79.09 కాగా, ముంబైలో రూ.84కు చేరింది. కాగా, గృహ వినియోగ ఎల్‌పీజీ సహా పీఎన్‌జీ ధరలు మాత్రం యథాతథంగా ఉన్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచినా.. తాము భారీస్థాయిలో నష్టాలు భరించాల్సి వస్తోందని చమురు కంపెనీలు చెబుతున్నాయి. లీటరు పెట్రోల్‌పై రూ.11, డీజిల్‌పై రూ.39 చొప్పున తమకు నష్టాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నాయి. ఐసీఆర్‌ఏ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత వశిష్ట్ మాట్లాడుతూ.. ధరల పెంపుతో కంపెనీలకు అత్యంత స్వల్ప ఊరట మాత్రమే లభిస్తుందన్నారు. గత పదేళ్లతో పోలిస్తే.. కంపెనీలకు రోజుకు సగటున రూ.500 కోట్ల మేరకు నష్టం వస్తోందని పేర్కొన్నారు. చమురు ధరలు నియంత్రణలోకి రాకపోతే.. మార్కెటింగ్ కంపెనీలు ధరలను మరోసారి సమీక్షించాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో ముడి చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడి.. ధరలు 50శాతం మేరకు పెరిగాయి. అయినప్పటికీ ఆ భారాన్ని తామే భరిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కొన్నాళ్ల కిందట పేర్కొంది. కానీ, కీలకమైన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన పదిరోజుల్లోనే ధరలను పెంచడం పట్ల రాజకీయ పక్షాలు విమర్శలు సంధిస్తున్నాయి. కాగా, 2022, మే తర్వాత దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగినా, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు లీటరుకు రూ.2 చొప్పున తగ్గించారు. ఇక, 14కేజీల వంటగ్యాస్ సిలిండర్‌పై ఇప్పటికే రూ.60 చొప్పున పెంచిన విషయం తెలిసిందే. అయితే.. దీనిపైనా కంపెనీలకు రూ.674 చొప్పున నష్టం వస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కాగా, పెట్రోల్ ఎగుమతు లపై వసూలు చేసే పన్నులను కేంద్రం ఒక్కసారిగా పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై ఏకంగా రూ.3 చొప్పున అదనపు పన్ను వసూలు చేస్తామని ప్రకటించింది. మరోపక్క, డిజీల్‌పై వసూలు చేసే పన్నును లీటరుకు రూ.23 నుంచి రూ.16.5కి తగ్గించింది. చమురు ధరల పెంపు ప్రభావం ద్రవ్యోల్బణంపై పడుతోందని వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) పేర్కొంది. గత మార్చిలో ద్రవ్యోల్బణం 3.40 శాతం ఉండగా ఏప్రిల్‌లో ఇది 3.48 శాతానికి చేరింది. హోల్‌సేల్ ధరల ద్రవ్యోల్బణం కూడా 42 నెలల గరిష్ఠానికి చేరి 8.3 శాతంగా కొనసాగుతున్నట్టు వివరించింది. చమురు ధరల పెంపుతో అన్ని రంగాలపైనా పరోక్ష ప్రభావం కనిపిస్తుందని పేర్కొంది. దేశంలో చమురు ధరలు పెరగడంపై విపక్షాలు మండిపడ్డాయి. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని పలు నాయకులు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందిస్తూ.. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన తప్పునకు ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికి రూ.3 షాకే తగిలిందని.. మిగిలిన ‘వసూళ్లు’ కూడా ఉంటాయన్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ.. నాయకత్వ సంక్షోభానికి, దూరదృష్టి లోపానికి ఈ ధరల పెంపు నిదర్శనమన్నారు. పెంచిన ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా డిమాండ్ చేశారు.

# జూన్ 21న మళ్లీ నీట్

(మొదటి పేజీ తరువాయి)

2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు ఆఫ్‌లైన్ (పేపర్ పెన్సిల్) విధానంలో పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలను మరోసారి ఎంపిక చేసుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 14వ తేదీ నాటికి అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని వివరించారు. అభ్యర్థులకు వారి పరీక్షా ఫీజును పూర్తిగా రీఫండ్ చేస్తామని, వచ్చే నెల జరిగే రీటెస్టును ఉచితంగా నిర్వహిస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం తొలుత ఈ నెల 3న నీట్ నిర్వహించిన విష యం తెలిసిందే. అయితే ప్రశ్నపత్రాలు లీకయ్యాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ మంగళవారం ప్రకటించింది.

**మరోసారి అలా జరగబోదు..**

విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుందని, నీట్-యూజీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మేంద్ర ప్రధాన్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఎలాంటి భయం లేకుండా విద్యార్థులంతా తిరిగి పరీక్ష రాయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అభ్యర్థులకు అండగా ఉంటుందని, ఈసారి అక్రమాలు జరగనివ్వబోమని పేర్కొన్నారు. ఏ మాఫియా గానీ, ధన బలం కానీ మీ సీటును లాక్కోకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. జరిగిన దానికి చింతిస్తున్నామన్నారు. ‘గెస్ పేపర్ల’ వ్యవహారం ఎన్టీఏ గ్రీవెన్స్ సిస్టమ్‌కు వచ్చిన అభ్యంతరాల తర్వాత వెలుగులోకి వచ్చిందని కేంద్ర మంత్రి వివరించారు. ఆ వెంటనే ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించామని తెలిపారు. నాలుగైదు రోజుల తర్వాత అక్రమాల వ్యవహారంపై ఒక స్పష్టత వచ్చిందని, గెస్ పేపర్ల పేరుతో ప్రశ్నపత్రం లీక్ అయిందనే నిర్ధారణకు వచ్చి, ఆ వెంటనే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా మే 3 నాటి పరీక్షను రద్దు చేశామని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎన్టీఏలోని వారైనా, బయటి వారైనా.. ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని ప్రధాన్ స్పష్టం చేశారు.

**ఈ ఏడాది నీట్ మినహాయించాలి: స్టాలిన్**

2026-27 విద్యా సంవత్సరానికి నీట్ నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ తమిళనాడు మాజీ సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ శుక్రవారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ మేరకు ఎన్‌ఎంసీ చట్టం-2019లోని సెక్షన్ 14ను సవరించేలా ఒక ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య అడ్మిషన్లు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతివ్వాలని అభ్యర్థించారు.

సంచిక: 349 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, మే 16, 2026

# చదువుకున్నోడికి చావు దెబ్బ



## ఘనంగా సామాజికవేత్త న్యాయవాది నర్రి స్వామి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ మే 15 వార్తా వేదిక సూర్య



తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం సర్వేల్ మల్లారెడ్డిగూడెం మొదలగు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది అనేకమందికి వృద్ధులకు మహిళలకు పేదలకు పండ్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ నా జన్మదినం పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఈ జీవితం పేద ప్రజలకు అంకితం అన్నారు వృత్తులకు మహిళలకు అభాగ్యులకు అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సముద్రం శీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్కరాజు, శ్రీరాములు మహేందర్ నరేందర్ బాలు అనేకమంది సామాజిక కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మైలార్‌దేవ్‌పల్లిలో శ్మశాన వాటిక స్థల పరిశీలన

### - ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు

### - సమస్యలను వివరించిన కాంగ్రెస్ శ్రేణులు

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :





స్థానిక శాసనసభ్యుల ఆదేశాల మేరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్మశాన వాటిక (గ్రేవ్ యార్డ్) అభివృద్ధికి మున్సిపల్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ముమ్మర చర్యలు చేపట్టారు. శుక్రవారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి శ్మశాన వాటిక స్థలాన్ని , మైలార్ దేవరపల్లి ఉడెంగడ్డలో లో గల గ్రేవ్ యాడ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో ప్రజలు ఎదుర్కొం టున్న పలు సమస్యలను నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శ్మశాన వాటిక ఆవరణలో తక్షణమే స్నానాల గదుల నిర్మాణం చేపట్టాలని, నీటి వసతి కోసం నూతనంగా బోరు వెయ్యాలని కోరారు.

అలాగే పరిసరాల క్లీనింగ్, రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) ఏర్పాటు అత్యంత అవస రమని అధికారులకు వివరించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరగా, వారు సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనంజయ, సీనియర్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్, సమ్‌రెడ్డి ప్రతాపరెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కె. లక్ష్మారెడ్డి, ఆంజనేయులు గౌడ్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ కుంభకోణం పై యువజన కాంగ్రెస్ సమర శంఖం ..

మహేశ్వరం మే 15 వార్త వేదిక సూర్య




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి,ఆదేశాల మేరకు మహేశ్వరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి రాజు,ఆధ్వర్యంలో

మహేశ్వరం మండల కేంద్రంలో భారీ నిరసన చేపట్టిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది..

గత 10ఏళ్ల మోడీ హయాంలో దాదాపుగా 89 సార్లు పేపర్ లీకులు జరిగాయి,48 సార్లు రి ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది,నీట్ పరీక్ష రద్దు కావడం వలన దేశవ్యాప్తంగా 22 లక్షల 12 వేల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,అదేవిధంగా పరీక్ష నిర్వహిణలో విఫలమైనందుకు ప్రధాని మోడీ,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి,లీకేజీకి కారణమైన లీకేజీ వీరుల పై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్ గారు ఉప్పుగడ్డ తాండ సర్పంచ్ రాజు నాయక్, గంగారం తండా సర్పంచ్ దేవేందర్, కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, మహేశ్వరం నియోజకవర్గ నాయకులు సందీప్ వరుణ్,కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య,అలె కుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు లాజర్,సుభాష్ మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకాష్, రాఘవేందర్, శ్రీశైలం,యాదగిరి, శివ, రాజు, నాగేందర్, మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల పెద్దలు పాల్గొననున్నారు.

## శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్ గా గుంటి మహేష్




తుర్కపల్లి, వార్త వేదిక సూర్య

వేముల లక్ష్మి దశరథ కల్లూరి వాసుదేవ రెడ్డి కొడపాక మహేష్ పల్లెపాటి కర్ణాకర్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఛైర్మెన్ గుంటి మహేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

నాపై నామ్మకంతో ఈ పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రమాకాంత్ శర్మ,మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను, వార్డు సభ్యులు అక్షిత మహేష్, నారా నాగరాజు,రాగుల మహేశ్వరి మల్లేష్,పల్లెపాటి అనిల్,కల్లూరి శ్రీనాథ్, గుంటి లావణ్య నాగరాజు, గ్రామ పెద్దలు కల్లూరి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గండు బస్వయ్య యాదవ్,గుంటి ఐలయ్య, రాములు,నారా నర్సింహా,

కర్రే రాజు ,కందుకూరి నరేష్ ,వేముల లక్ష్మి నర్సయ్య,లక్ష్మయ్య కొడపాక పాపయ్య, బిక్షపతి చిలివేరు రవి, కల్లూరి వెంకట్ రెడ్డి,మనుపటి బిక్షపతి,వెంకట్ స్వామి,చంద్రమౌళి, సుధాకర్, దేవేందర్ ,శ్రీను ,దత్తయిపల్లి సర్పంచ్ కర్ణాకర్,ఉప సర్పంచ్ కిషన్,గ్రామ శాఖ మల్లేష్ దేవరుప్పుల ఐలయ్య, గుంటి మల్లేష్ ,వెంకటేష్, కర్ణాకర్ ,గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు

## చౌటుప్పల్ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు: అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



చౌటుప్పల్, మే 15: వార్త వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, స్థానిక ఆర్‌డిఓ తో కలిసి వార్డుల వారీగా తాగునీటి సమస్యలపై కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులలో సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని చైర్‌పర్సన్‌కు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా కమిషనర్, ఏఈ మరియు క్షేత్రస్థాయిలోని వాటర్ మెన్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అవసరమైతే ప్రైవేట్ బోర్ల లీజు, అదనపు ట్యాంకర్ల ఏర్పాటు: చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని వార్డుల్లో సమృద్ధిగా నీరు ఉన్న బోర్లను గుర్తించామని తెలిపారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్లను లీజుకు తీసుకోవడం జరిగిందని, అదనంగా మరో 6 నీటి ట్యాంకర్లను కూడా లీజుకు తీసుకుని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ గారి ఆదేశానుసారం ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకుంటూ ప్రజలకు నీటి కొరత లేకుండా మా టెక్నికల్ టీం, వాటర్ మెన్ లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, అందరూ వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్‌ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, టీడబ్ల్యూఐ సంతోష్ కుమార్, వాటర్ మెన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మణికొండ, నెక్నంపూర్ పరిధిలో తీవ్ర తాగునీటి సంక్షోభం

### - ప్రారంభోత్సవాలు జరిగినా అందని జలాలు.. మే 17న 'వాక్ ఫర్ వాటర్' శాంతియుత ప్రదర్శన

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :



పక్కనే జంట జలాశయాలు ఉన్నప్పటికీ.. మణికొండ, నెక్నంపూర్ పరిధిలోని నివాసితులకు మాత్రం చుక్క నీరు దొరకని పరిస్థితి దాపురించింది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా, తీవ్రమైన తాగునీటి సంక్షోభంతో ఇక్కడి ప్రజలు అల్లాడి పోతున్నారు. 2000 అడుగుల లోతుకు పడిపోయిన భూగర్భ జలాలు, ఏడాది గడిచినా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని రిజర్వాయర్లు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిరసనకు, ప్రజా చైతన్యానికి వేదికగా మే 17 (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు వాక్ ఫర్ వాటర్ పేరిట భారీ శాంతియుత ప్రదర్శన చేపట్టనున్నట్లు స్థానిక కాలనీల ప్రతినిధులు ప్రకటించారు. గత ఏడాది ఫిబ్రవరి 25న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా డిజిటల్ విధానంలో ప్రారంభించబడిన నీటి రిజర్వాయర్లు నేటికీ పూర్తిస్థాయిలో ప్రజల దాహం తీర్చలేక పోతున్నాయి. ఆలకాపూర్ స్పోర్ట్స్ పార్క్ రిజర్వాయర్: 2.5 ఎం ఎల్ డి సామర్థ్యం, ఎల్‌ఐసీ కాలనీ నీటి రిజర్వాయర్: 1 ఎం ఎల్ డి సామర్థ్యం,

కృష్ణారెడ్డి ఎన్‌క్లేవ్ రిజర్వాయర్: 1 ఎం ఎల్ డి సామర్థ్యం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టులు ప్రారంభమై ఇంతకాలం గడిచినా, ప్రజలకు పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆలస్యానికి కారణమైన అధికారులు ప్రస్తుతం విధుల్లో ఉన్నా, బదిలీ అయినా లేదా పదవీ విరమణ చేసినా.. వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం మణికొండ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఏకంగా 2000 అడుగుల లోతుకు పడిపోవడం భవిష్యత్తు ప్రమాద ఘంటికలకు సూచికగా మారింది. "నీరు ఉంటేనే భవిష్యత్తు" అనే సత్యాన్ని గ్రహించి, ప్రతి ఒక్కరూ నీటి పొదుపును పాటించాలని సామాజిక కార్యకర్తలు పిలుపునిచ్చారు.

రాజ్యాంగం కల్పించిన జీవన హక్కులో నీరు ఒక భాగం. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా తమ స్వరాన్ని వినిపించాల్సిన సమయం ఆసన్నమైంది. మన పిల్లల భవిష్యత్తు కోసం నిర్వహించే ఈ శాంతియుత నడక నెక్నంపూర్ చింతచెట్టు వద్ద ప్రారంభమై.. పుప్పాలగూడ పోస్టాఫీస్ మీదుగా మణికొండ మర్రిచెట్టు వద్ద గల జలమండలి కార్యాలయం వరకు కొనసాగుతుంది. ఈ ప్రజా ప్రయోజన కార్యక్రమంలో మహిళలు, యువత, వృద్ధులు, ప్రతి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే, ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపించేలా ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంపై జరిగిన సమీక్షా సమావేశంలో స్థానిక ప్రతినిధులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది రేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, యాలాల కిరణ్, జై రామ్, భాను చందర్, బొడ్డు శ్రీధర్, రాజేంద్ర ప్రసాద్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, రామ సుబ్బారెడ్డి, రమణ మూర్తి, బాబు రావు, బిందు, దేవి ప్రియ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## బండి బాగిరత్ ను వెంటనే అరెస్ట్ చేయాలి : మాజీ కార్పొరేటర్ - కంది శైలజ

సికింద్రాబాద్, మే 15(వార్త వేదిక సూర్య)
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు ఆదేశాల మేరకు శుక్రవారం నెక్లెస్ రోడ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నందు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి బాగిరత్ పోక్సో కేసు చేసిన సందర్భంగా ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ డివిజన్ మహిళ నేతలతో కలిసి డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

### మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మే 15(వార్త వేదిక సూర్య)




ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథను అరెస్ట్ చేయాలని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో సీతాఫలమండి డివిజన్ మహిళా నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల ధర్నాలో పాల్గొన్నారు. మైనర్ బాలికను శారీరకంగా మానసికంగా వేధించిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఫోక్సో కేసు నిందితుడిని దేశం దాటిపోయేలా పోలీస్ వ్యవస్త,రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని అభిప్రాయపడ్డారు ఆందోళన చేస్తున్న మాజీ కార్పొరేటర్ డా.సామల హేమ గారిని.ఇతర మహిళ నాయకురాలు లను అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ నాయకురాలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్-2 యువజన విభాగం నియామకం

- రాష్ట్ర యువత అధ్యక్షుడు: ఆడికే సంతోష్ కురుమ
- రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు: ఎన్. రమేష్ కురుమ
- జంట నగరాల (హైదరాబాద్ - సికింద్రాబాద్) ఉపాధ్యక్షుడు: పూజారి ప్రవీణ్ కురుమ

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం (రిజిస్టర్ నెంబర్: 15/1951) ఎన్నికల నేపథ్యంలో ప్యానెల్-2 తమ యువజన విభాగం నూతన కమిటీని ప్రకటించింది. సంఘం బలోపేతానికి, కురుమ సమాజ సంక్షేమానికి యువతరం పాత్ర అత్యంత కీలకమని భావిస్తూ ఈ కీలక నియామకాలు చేపట్టినట్లు ప్యానెల్-2 ముఖ్య నాయకులు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన ప్యానెల్-2 యువ నాయకులు రాష్ట్ర యువత అధ్యక్షుడు ఆడికే సంతోష్ కురుమ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు ఎన్. రమేష్ కురుమ జంట నగరాల (హైదరాబాద్ - సికింద్రాబాద్) ఉపాధ్యక్షుడు పూజారి ప్రవీణ్ కురుమ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ప్యానెల్-2 ప్రతినిధులు మాట్లాడుతూ, కురుమ సమాజ హక్కుల సాధన కోసం మరియు క్షేత్రస్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసేందుకు నూతన యువ కమిటీ శ్రమిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో యువతను పెద్ద ఎత్తున ఏకం చేసి, సమాజ అభివృద్ధికి సరికొత్త కార్యాచరణతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్యానెల్-2 నాయకత్వానికి నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకాల పట్ల కురుమ సంఘం ప్రతినిధులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన యువ నాయకులకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు అందజేశారు.

# పుస్తకం చేతిలో ఉంటే భవిష్యత్తు బంగారమే



### ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ - విద్యార్థులకు ప్రేరణనిచ్చిన లైబ్రరీ డే కార్యక్రమం



మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :
విద్య అనేది కేవలం మార్కుల కోసం కాదు.. జీవితాన్ని మార్చే శక్తి అని చాటిచెప్పేలా విద్యా వారోత్సవాల్లో భాగంగా మణికొండ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన లైబ్రరీ డే కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాల విలువను వివరించారు. రోజుకు ఒక మంచి పేజీ చదివినా అది జీవితంలో ఒక గొప్ప మార్పుకు నాంది అవుతుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత చరిత్రలు, విజ్ఞాన గ్రంథాలు, శాస్త్ర సాంకేతిక పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జ్ఞానం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలి పారు.మొబైల్ ఫోన్లలో సమయాన్ని వృథాచేయకుండా లైబ్రరీల్లో గడిపితేనే భవిష్యత్తు వెలుగులతో నిండిపోతుందని ఆయన సూచించారు. ఈరోజు పుస్తకం చదివే విద్యార్థే రేపటి సమాజానికి మార్గదర్శి అవుతాడు అని ప్రేరణాత్మకంగా మాట్లా డారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కూడా పుస్తక పఠనం తమలో కొత్త ఆలోచనలను పెంచుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు లైబ్రరీ వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించగా, విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిరంజన్, తలారి మల్లేష్, కె. రామకృష్ణ రెడ్డి, శ్రీరాములు,



## జనగణనతోనే సంక్షేమ పథకాల రూపకల్పన: మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి

- కేపీఆర్ కాలనీలో వివరాల సేకరణ ప్రక్రియ ప్రారంభం
- ఎన్యూమరేటర్ల పనితీరును పరిశీలించిన గండిపేట ఎంఈఓ నిరంజన్



మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :
దేశ సమగ్ర అభివృద్ధికి పునాది అయిన జనగణన కార్యక్రమంలో ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొని పూర్తి సహకారం అందించాలని మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి కోరారు. జనగణన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మణికొండ కేపీఆర్ కాలనీలోని మణికొండ మాజీ సర్పంచ్ కొండకళ్ల లక్ష్మమ్మ -- రామకృష్ణ రెడ్డి నివాసంలో ఎన్యూమరేటర్లు వారి కుటుంబ వివరాలను సేకరించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా గండిపేట మండల విద్యా అధికారి నిరంజన్ అక్కడికి చేరుకుని, ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న వివరాల సేకరణ ప్రక్రియను క్షేత్రస్థా యిలో పరిశీలించారు. కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగేందుకు ఎన్యూమరేటర్లకు పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల నిజమైన అవసరాలు, జనాభా గణాంకాలు స్పష్టంగా తెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో జనగణన అత్యంత కీలక పాత్ర పోషిస్తుం దని చెప్పారు. ప్రతి కుటుంబం తమ సరైన వివరాలను నమోదు చేయించుకోవడం ద్వారానే ప్రభుత్వ పథకాల రూపకల్పనకు సరైన తోడ్పాటు అందించి నట్లవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఇమ్రాన్ అలీ, రజిని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 9 లోపు సెన్సస్ హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్

- శంషాబాద్ సర్కిల్‌లో జనగణన సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్
- ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశం

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో కొనసాగుతున్న సెన్సస్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. శంషాబాద్ సర్కిల్-18 పరిధిలోని 118వ డివిజన్‌లో శరవేగంగా జరుగుతున్న జనగణన ఎన్యూమరేషన్ సర్వేను అడిషనల్ కమిషనర్ కె. చంద్రకళతో కలిసి ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి వివరాల సేకరణ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ, డేటా నమోదు విధానాలను కమిషనర్ నిశితంగా పరిశీలించి.. ఎన్యూమరేటర్లు, సూపర్వైజింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జూన్ 9, 2026 లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు. నగర పరిధిలో ఏ ఒక్క ఇల్లూ మిస్ కాకుండా, ప్రతి ఒక్కరి వివరాలు ఖచ్చితత్వంతో నమోదు కావాలని స్పష్టం చేశారు. జనగణన కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదైనందున.. డిప్యూటీ కమిషనర్లు సమన్వయంతో వ్యవహరించి సర్వేను విజయవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనులు మరింత వేగవంతం చేసేందుకు అవసరమైతే బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ల సేవలను కూడా వినియోగిం చుకోవాలని దిశానిర్దేశం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు కీలకమైన జనగణన సర్వేకు ప్రజలంతా పూర్తిస్థాయిలో సహకరించి, ఎన్యూమరేటర్లు అడిగే వివరాలను సరైన రీతిలో అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. చంద్రకళ, డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్‌కు కాటేదాన్ వర్తకుల మద్దతు: సన్నాహక సమావేశం విజయం

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :
ఈనెల 20వ తేదీ బుధవారం నాడు దేశవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన 'ఆలిండియా మెడికల్ షాప్ బంద్' కార్యక్రమానికి కాటేదాన్ ఏరియా ఔషధ వ్యాపారులు పూర్తి మద్దతు ప్రకటించారు. బంద్‌ను విజయవంతం చేసేలా స్థానిక మెడికల్ షాపుల నిర్వాహకులతో కాటేదాన్ పరిధిలో ఒక ముఖ్యమైన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫార్మసీ రంగంలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర ప్రభుత్వ కొన్ని విధానాలకు వ్యతిరేకంగా ఆలిండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాటేదాన్ ఏరియాలోని ఔషధ వ్యాపారు లందరూ బుధవారం నాడు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం మినహా మిగిలిన అన్ని రకాల మందుల దుకాణాలు మూతపడతాయని పేర్కొన్నారు.ఈ సన్నాహక సమావేశంలో స్థానిక ఫార్మసీ నిర్వాహకులు, అసోసియేషన్ ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు





## శ్రీ సుదర్శన భువరహ స్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 15(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ శివాజినగర్ శ్రీ సుదర్శన భువరహ స్వామి జయంతి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి 108 కలహాలతో నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు

## ఘనంగా పిట్ల నాగేష్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, మే 15(వార్త వేదిక సూర్య)




భారతీయ జనతా పార్టీ నాయకులు పిట్ల నాగేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి పాల్గొని ఆయనకు ఘనంగా శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, లడ్డు, రాహుల్ యాదవ్, నర్సింగ్, వీరయ్య, సంజయ్, రఘులు తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణం సబ్ స్టేషన్‌లో నిర్వహించిన INTUC 327 జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొని జెండాను ఆవిష్కరించారు-

నల్గొండ టౌన్ మే 15 (వార్త వేదిక సూర్య)





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కార్మిక పక్షపాతే" అని పేర్కొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే విధానాలు తీసుకొస్తోంది. గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు నూనె వాడొద్దు, బంగారం కొనొద్దని చెప్పడం విచారకరం" అన్నారు.

"కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు కానీ అప్పుల పాలు చేశారు. మన ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది" అని తెలిపారు.

**ప్రభుత్వ పథకాలు:**

"ప్రస్తుతం మన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" అని వివరించారు.

**నకిరేకల్ అభివృద్ధి:**

"నకిరేకల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం.సాగునీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం" అని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ×ీమీఖజ నాయకులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగిర్‌లో నీటి గోస.. రోడ్డెక్కిన జనం!





- బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో 'వాక్ ఫర్ వాటర్' పాదయాత్ర
- కదలివచ్చిన కాలనీ అసోసియేషన్లు, సంక్షేమ సంఘాలు
- 'రాజకీయ లబ్ధి కోసమే సీఎం రేవంత్, బండి సంజయ్ లాలూచీ'.. కార్తీక్ రెడ్డి తీవ్ర విమర్శలు

మైలర్ దేవ్ పల్లి, మే 15 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి కొరత తీవ్రరూపం దాల్చింది. నీటి ఎద్దడితో అల్లాడు తున్న కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, వారికి మద్దతుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో 'వాక్ ఫర్ వాటర్' పేరిట భారీ నిరసన పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు మరియు మహిళలు, అబాలగోపాలం పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలికారు. ప్లకార్డులు చేతబూని మున్సిపల్ అధికారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్ర అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉంటూ, ఆర్థికంగా, వాణిజ్య పరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాజేంద్ర నగర్ ప్రాంతంలో ఇప్పటికీ ప్రజలు మంచినీటి కోసం మైళ్ల దూరం నడవాల్సి రావడం, ట్యాంకర్లపై ఆధారపడటం అత్యంత విచారకరమన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా మంచినీటి సరఫరాను పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తక్షణమే అంతరాయం లేని తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలి. కాలనీల అవసరాలకు అనుగుణంగా నీటి కోటాను పెంచే వరకు మా 'వాక్ ఫర్ వాటర్' ఉద్యమం ఆగేది లేదన్నారు.

ఇదే వేదికపై నుంచి కార్తీక్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలపై సంచలన విమర్శలు చేశారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న అంతర్గత ఒప్పందాలు ఇప్పుడు బహిర్గత మవుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆయనను అరెస్ట్ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెనకేసుకొస్తున్నారని మండిపడ్డారు. చట్టం అందరికీ ఒక్కటే అయినప్పుడు, బండి భగీరత్ విషయంలో ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి దీనంతటికీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు వందలాది మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జనగణనలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొనాలి



**కుటుంబ వివరాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్ ..**

నల్గొండ టౌన్ మే 15 (వార్తా వేదిక సూర్య)

భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల ప్రణాళిక రూపకల్పనలో జనగణన గణాంకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సమగ్ర సమాచారం జనగణన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు.

ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

అలాగే జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.

ప్రజలు తమ ఇంటికి సంబంధించిన వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని సూచించారు.

జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు సిద్ధమై దేశ అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సహకరించి జనగణన--2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే వేముల వీరేశంసమీక్ష

నల్గొండ టౌన్ మే 15 (వార్త వేదిక సూర్య)



నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఐజు, ాణలు, ాజులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఖ్య ఆదేశాలు:

1. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి.
2. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.
3. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి.
4. ఎండాకాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలి.
5. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా అధికారులు స్పందించాలని అన్నారు.

"రైతులకు, గృహ వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి. విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకూడదు" అని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఓవర్‌లోడ్ సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని తక్షణ చర్యలకు ఆదేశించారు.

# ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

నల్గొండ టౌన్ మే 15 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.

తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు చెప్పారు. అలాగే "బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించారు.

నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా



చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్ ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

యూనిట్ నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం, అవసరమైన రికార్డులు నిర్వహించడం పై ఆహార భద్రత అధికారి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇదే సందర్భంగా ప్రకాశం బజార్‌లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఈచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200 కిలోల చికెన్‌ను అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. అనంతరం అది ఫంక్షన్ హాల్‌కు తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్ లైసెన్స్ మరియు సంబంధిత పత్రాలతోనే మాంసం రవాణా చేయాలని సూచించారు

# గంజాయిని రవాణా చేస్తున్న ఐదుగురు నిందితులని అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్

## ఐదుగురు గంజాయి నిందితుల అరెస్ట్

## వీరి వద్ద నుండి సుమారు రూ.లక్ష రూపాయల విలువ గల 2.2 కేజి. ల గంజాయి, 2 కత్తులు, 3-సెల్ ఫోన్ లు మరియు 1 -బైక్ స్వాధీనం



నల్గొండ టౌన్ మే 15 (వార్త వేదిక సూర్య)

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం, ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు, తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో బాగంగా నల్లగొండ జిల్లాలో గౌరవ ఎస్పి శ్రీ శరత్ చంద్ర పవార్, ఖూా నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కొరకు మిషన్ పరివర్తన్ ను తీసుకు రావడం జరిగినది, ఇందులో బాగంగా ఋూా, శివరాం రెడ్డి, నల్గొండ ఆధ్వర్యంలో, చండుర్ సిఐ పర్యవేక్షణ లో తేదీ: 14.05.2026 రోజు న సాయంత్రం 15.30 గం. లకు జి.ఎల్ గార్డెన్ వెనుక వైపు వేప చెట్టు కింద ఐదుగురు వ్యక్తులు గంజాయి పంచుకుంటునరన్న నమ్మదగిన సమాచారం మేరకు, కనగల్ యస్.ఐ కే.రాజీవ్ రెడ్డి మరియు వారి సిబ్బంది తో యుక్తముగా జి.ఎల్ గార్డెన్ దగ్గరలో వేప చెట్టు వద్ద ఐదుగురు వ్యక్తులు ఒక మోటార్ సైకల్ తో యుండి గంజాయి పంపిణీ చేయుచుండగా , యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి, విచారణ చేయగా! వారు తమ పేర్లు 1 బొడ్డు చందు, తండ్రి సతీష్, 2 కానుగు సాయిరామ్, తండ్రి వెంకటేశం, 3 జిల్లా చందు, తండ్రి శంకర్, 4 చాడ క్రాంతికుమార్, తండ్రి శ్రీను, 5 బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ తండ్రి వెంకటేశం ల నుండి 2.2 కేజిల గంజాయిని, (3) సెల్ ఫోన్ లు, మరియు గంజాయి తీసుకపోవటానికి ఉపయోగించిన bike bearing No TS-05-FC-3372 ఛీూ200 లను స్వాదిన పరుచుకున్నారు. పై వ్యక్తులు ఒక మూడు నెలల నుండి ఇట్టి గంజాయి వ్యాపారం చేస్తున్నామని, ఇట్టి ధూల్ పేట్, హైదరాబాద్ లోని మన్నీ అనే మహిళ నుండి కొనుగోలు చేసి వాడుకుంటున్నారు.

మిషన్ పరివర్తన లో బాగంగా, నల్గొండ ఞూ , జిల్లా సమాచార నిమిత్తము, జిల్లా పోలీసు కార్యాలయము నంధు, ఈూచీజీూ ౄూ×జజు జూచీ=ూజు =ూవీ ను ఏర్పాటు చేయడం జరిగినధి, ధీని లో బాగంగా ఫోన్ నం. 8712670266 ను అంధుబాటులోకి తేవడం జరిగినది, జిల్లా ప్రజలు ఎవరైనా ఇట్టి నెంబర్ కు ఫోన్ చేసి గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వవచ్చును, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.

ఇట్టి గంజాయి కేసును చండూర్ సి.ఐ.టి.రాము పర్యవేక్షణలో బాగంగా చేధించిన కనగల్ యస్.ఐ., కే.రాజీవ్ =వ౯ంఎ, వారి సిబ్బంది రమేశ్, సురేష్, విజయ శేకర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపి లను . నల్లగొండ డియస్పి కె.శివరాం రెడ్డి అభినందించారు.



## అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణన్నీ పూర్తి చెయ్యాలి

### మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

గట్టుప్పల. మే 15.వార్త వేదిక సూర్య:

అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్నీ పూర్తి చేయాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాల భవనము పురాతనమైనందున గత ప్రభుత్వంలో మన ఊరు-మన బడి పథకం క్రింద మంజూరు ఐనందున . కాంగ్రెస్ ప్రభుత్వంలో మన బడి పథకం రద్దు చెయ్యడం తో ప్రజా ప్రభుత్వం లో పాత భవనమును తొలగించి కొత్త భవన నిర్మాణము చేయించాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం కోరారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మన బడి పథకమును రద్దు చెయ్యడంతో పెండింగ్ లో ఉన్న ప్రాథమిక పాత పనుల భవన నిర్మాణము ఆగిపోయిందని . పాఠశాల గదులు లేక చెట్ల క్రిందనే స్కూలు నడుపుచున్నారని వెంటనే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణనికి నిధులు మంజూరు చేసి . నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో కి తీసుకరావాలని కోరారు

## మండల ప్రధమ, ద్వితీయ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే

నాంపల్లి మే 15(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 567 మార్కులతో కర్నాటి భువన మరియు వల్లపు శ్రీజ ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకును, 562 మార్కులతో మారపాకుల జశ్విత మండల రెండవ ర్యాంకులను సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం నాడు తన నివాసంలో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ ఇంత మంచి మార్కులు సాధించినందుకు గాను విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుతూ.. ఉన్నత లక్ష్యాల వైపు పయనిస్తూ... పుట్టిన గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను స్థాపించి, ప్రతి సంవత్సరం 100% ఫలితాలతో మండల మొదటి ర్యాంకులను సాధిస్తున్నందుకుగాను గాంధీజీ విద్యాసంస్థ యాజమాన్యం ను,ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, కందుల కృష్ణయ్య బుషిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కవులు, రచయితలకు సన్మానం



నల్లగొండ బ్యూరో, మే 15 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ లో పుస్తక ప్రదర్శన పుస్తక సమీక్ష, పుస్తక విరాళం, మరియు నల్లగొండ ప్రాంతానికి చెందిన కవులు రచయితలకు సన్మాన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఎస్ రాజారామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పుస్తక ప్రదర్శన మరియు ఉత్తమ గ్రంథాలయ సందర్శకుల కళాశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యామ్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రంథాలయ ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని, విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయడం నేర్చుకొని తద్వారా సమాజ అభ్యున్నతికి రచయితల పాత్ర ఎంత ముఖ్యమో అర్థం చేసుకుంటారని తెలిపారు. నల్గొండ ప్రాంతానికి చెందిన కవులు మరియు రచయితలు శ్రీ మేరెడ్డి రెడ్డి యాదగిరిరెడ్డి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మనస్ వెంకన్న అంబటి వెంకన్న మరియు భాను శ్రీ కొత్వాల్ తను రచించిన రచనల పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ, కవులు రచయితలు సాధారణ ప్రజల సమస్యలను తమ కలంతో ప్రపంచానికి తెలియజేస్తారని, వారి రచనలు సమాజంలో మార్పుకు దోహదపడతాయి అని తెలిపారు. అంబటి వెంకన్న మాట్లాడుతూ.. రచయితలను గౌరవించడం ద్వారా మనం సాహిత్యానికి, సంస్కృతికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని ఇది భవిష్యత్ తరాలకు సాహిత్య విలువలను తెలియజేసే మంచి అవకాశం అని తెలియజేశారు. మునాసు వెంకన్న మాట్లాడుతూ, గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించి, రచయితలను గౌరవించినప్పుడే సమాజం సుసంపన్నం అవుతుంది అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. కళాశాల విద్యా కమిషన్ ఆదేశాల మేరకు ఈ వారవత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈరోజు గ్రంథాలయ శాఖ తరపున పుస్తక ప్రదర్శన పుస్తక విరాళం పుస్తక సమీక్ష నూతన పుస్తకాల ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ రాజారామ్ రచించిన నూతన పుస్తక ఆవిష్కరణ కూడా చేశారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ, విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలాధారం అని, పుస్తకాలు జ్ఞానానికి నిలయాలు అయితే, రచయితలు ఆ జ్ఞానాన్ని సమాజానికి అందించే దీపస్తంభాలు అని తెలిపారు.విద్యా వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయంలో కవులు రచయితలకు సన్మానం నిర్వహించడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, ఇది రచయితల సేవలను గౌరవించడం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించే ఒక ఉత్తమ కార్యక్రమం అని తెలియజేశారు. గర్వం కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మల్లేశ్వరి ప్రొఫెసర్ అరవింద, డాక్టర్ వసంత, డాక్టర్ దయానంద్, డాక్టర్ సరిత, డాక్టర్ సునీత, రామ్ రెడ్డి మల్లికార్జున్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీ డి. హరిచందన

నల్లగొండ బ్యూరో, మే 15 (వార్తా వేదిక సూర్య )

వరదలు, అడవి మంటలు (చిచ్చు) మరియు పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందన, వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు సంసిద్ధతను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఆదేశించారు. వరదలు, అడవి మంటలు మరియు పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనే సంసిద్ధత పై ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మాక్ డ్రిల్స్ (నమూనా విన్యాసాలు) నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీ డి. హరిచందన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో కలిసి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షిస్తూ నల్గొండ జిల్లా ప్రమాదాల మాక్ డ్రిల్ కు ఎంపికైందని, ఈనెల 18 న నిర్వహించే మాక్ డ్రిల్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. కాగా ఈ విన్యాసాల సమయంలో సమర్థవంతమైన సమన్వయం, సకాలంలో స్పందన ఉండేలా అన్ని శాఖలు, జిల్లా యంత్రాంగాలు పని చేయవలసిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలు మరియు అత్యవసర సేవల సంస్థలు విపత్తులను ఎంతవరకు ఎదుర్కోగలవో పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించబడతాయి. ఫైర్ సర్వీసెస్ డి.జి. విక్రమ్ సింగ్ మాన్, ఎన్.డి.ఎం.ఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బెహ్లా (రిటైర్డ్), జిల్లా నుండి అడిషనల్ ఎస్పీ రమేష్,జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్, ఇతర అధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, మే 15 (వార్తా వేదిక సూర్య )

ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధాన్య పథకాల పై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేసేందుకు గాను మండలాల ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లు ఎక్కువగా పెండింగ్ ఉన్న కేంద్రాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని, లారీలు, హమాలీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నూటికి నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, గ్రౌండింగ్ కాని వాటిని రద్దుచేసి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. ఎల్-3 నుండి ఎల్-1 కు వచ్చే కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జూన్ 2న నిర్వహించనున్న లక్ష గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లాకు 6 వేల ఇళ్ల లక్ష్యం కేటాయించబడిందని, నిర్దేశించిన సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను పూర్తిచేయాలని తెలిపారు.

# అక్రమంగా నింపిన నాన్ టీచింగ్ పోస్టులు నియామకాన్ని వెంటనే నిలిపివేయాలని వి.సి కి వినతి

నల్లగొండ బ్యూరో, మే 15 (వార్తా వేదిక సూర్య )

ఇటీవలే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ పోస్టులకు వచ్చిన నోటిఫికేషన్ నామ మాత్రం మాత్రమే, ఎలాంటి రోస్టర్ విధానాన్ని అమలు చేయకుండా ఏజెన్సీ వారు ఒక్కొక్క పోస్టుకు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు తీసుకొని ఎలాంటి విద్యార్హతలు పరిశీలించకుండా దాదాపు 50 పోస్టుల వరకు రాజకీయ అండతోని ,ఆర్థిక బలంతోని,వచ్చిన వారిని పోస్టులలో నింపడం జరుగుతుంది. ఇలా అక్రమంగా నింపిన పోస్టులను తక్షణమే నిలిపివేసి. నిరుద్యోగులకు అన్యాయం చేసి స్వలాభం కోసం పనిచేస్తున్న ఏజెన్సీల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వాటి ఏజెన్సీని రద్దు చేసి, రోస్టర్ విధానాన్ని అమలు చేస్తూ ఈ పోస్టులకు అప్లికేషన్ పెట్టుకున్న నిరుద్యోగులు అందర్నీ పిలిచి సర్టిఫికెట్లు వెరిఫై చేసి అర్హత కలిగిన వారిని ఎలాంటి అవకతవకలు లేకుండా నింపాలని,అసలైన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాత్మా గాంధీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఖాజా హుస్సేన్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్ స్వేరో, యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సాగర్ల కరుణాకర్ యాదవ్ , కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**యాదగిరిగుట్ట మే 15 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని 5వ వార్డు బి ఆర్ ఎస్ పట్టణ సీనియర్ నాయకులు గడ్డం చంద్రం గౌడ్ అమ్మగారు ఆదివారం రోజున మరణించగా విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారితో బి ఆర్ ఎస్ నాయకులు తంగళ్లపల్లి సుగుణాకర్, అంకం నరసింహ, మున్సిపాలిటీ 9వ వార్డుమాజీ కౌన్సిలర్ దండబోయిన అనిల్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, ఐలయ్య, యాకూబ్, భక్త కన్నప్ప, ధీరావత్ వీరేందర్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉచిత సైకిల్, చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ




**రామన్నపేట,మే 15 (వార్త వేదిక సూర్య) :** శుక్రవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ హిందు డిగ్రీ కళాశాలలో నిరుపేదలైన ఏన్నారం , కక్కిరేణి , తుమ్మలగూడెం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు , రామన్నపేట లో ఉన్న వికలాంగునికి 4 సైకిళ్ల , చిరు వ్యాపారులకు 10 గొడుగుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి వనకంటి భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు , నిరుపేదలకు ఉపాధి భరోసా కల్పించడానికి లయన్స్ క్లబ్ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని వివిధ రంగాల్లో ముందు వెళ్లి వారి అభివృద్ధి బాటలో మళ్ళించే ప్రయత్నంలో మొదటి అడుగు లయన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో... లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు లయన్ గాలయ్య బోయ,కార్యదర్శి లయన్ డాక్టర్ భాస్కరరావు పనకంటి, కోశాధికారి లయన్ ఎండి ఉస్మాన్, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కృష్ణారెడ్డి, యాపాల గుత్తా నర్సిరెడ్డి,నూల సిద్ధప్ప,బొడ్డు శంకరయ్య, గోవర్ధన చారి, సురేందర్రావు సంజీవరెడ్డి పాల్గొనడం జరిగింది

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ ఐ ,సి ఐ



**రామన్నపేట,మే 15 (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలోని విద్యా రైస్ మిల్లు ని ఎస్ ఐ మరియు సి ఐ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, ధాన్యం తూకాలు, రైతులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు.రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు మరియు ఎస్ఐ నాగరాజు , ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలి. తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు" అని స్పష్టం చేశారు

# ముత్తిరెడ్డిగూడెం చౌరస్తాలో సిపిఐ ధర్నా..

## బండి భగీరథుని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్!



**మోటకొండూరు,మే 15 వార్తా వేదిక సూర్య :** బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథుని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ముత్తిరెడ్డిగూడెం చౌరస్తా లో ఘనంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ( ఎన్ ఎఫ్ ఐ డబ్లు ) మండల కార్యదర్శి మంచాల రాధమ్మ,సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు రోడ్డుపై నిరసన తెలుపుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.ఈ సందర్భంగా గాదెగాని మాణిక్యం మాట్లాడుతూ.. రాజకీయ పలుకుబడితో సామాన్య విద్యార్థులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో క్షమించరాని నేరమని మండిపడ్డారు. బండి భగీరథునిపై కేసు నమోదైనప్పటికీ పోలీసులు అరెస్ట్ చేయడంలో జాప్యం చేయడం వెనుక అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, నిందితుడిని తక్షణమే రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు.నిందితునిపై కఠిన చర్యలు తీసుకోకపోతే మండల వ్యాప్తంగా ప్రజా సంఘాలను ఏకం చేసి భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు బొడిగే దర్శన్, ముసుకు పెంట రెడ్డి,పసుల నర్సింహ,మహిళా సంఘ నాయకులు మంచాల పద్మ, బండి అనసుర్య, దుషెటి ఆండాలు, మంచాల సుదర్శన్, చిట్టిగల్ల చంద్రమ్మ,గుర్రాల రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ ధరల మోత..

- పెట్రోల్ పై రూ ₹3.39, డీజిల్ ₹3.26 పెరుగుదల, పవర్ పెట్రోల్ 4 పెరుగుదల
- మొదట కృత్రిమ. కొరత... ఆపై ధరల మోత..
- నల్లగొండ పీజయన్‌లో ఆర్టీసీకి రోజుకు లక్ష రూపాయలు అదనంగా భారం

**రామన్నపేట, మే 15 ,(వార్తా వేదిక సూర్య) :** ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ యుద్ధ కారణంగా పెట్రోల్ డీజిల్ కొరత ఉందని నమ్మిస్తూ వినియోగదారులను భ్రమలో పెట్టి బంకు యజమానులు కావాలని కృత్రిమ కొరత సృష్టించి ఇబ్బందులు పడిన కొద్ది రోజులకే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ చ మరు కంపెనీలు పెట్రో బాంబు పేల్చాయి . తమిళ నాడు ,కేరళ పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల కారణంగా పెట్రోల్ డీజిల్ ధర పెంచకుండా కృత్రిమ కొరతను సృష్టించి ఎన్నికలు ముగియగనే కొద్ది రోజులకే

పెట్రోల్ ,డీజిల్ ధరలను కంపెనీ యాజమాన్యాలు పెంచుకున్నట్లు ప్రకటించారు. పెట్రోల్ డీజిల్ ధరలు సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం అవుతుంది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 539పెట్రోల్ బంకులు ఉన్నాయి నల్లగొండ 204 సూర్యాపేట185 యాదాద్రి భువనగిరి150

పెట్రోల్ పై రూ ₹3.39, డీజిల్ ₹3.26 పెరుగుదల, .

పెట్రోల్ ₹110.89 (↑₹3.39), డీజిల్ ₹98.96 (₹3.26).

పెట్రోల్ మూడు రూపాయల 39 పైసలు. డీజిల్ పై డీజిల్ ₹98.96 (↑₹3.26). పవర్ పెట్రోల్ 4 కు పెంచుతూ ప్రకటించాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం. పెట్రోల్ డీజిల్ పై ఎలాంటి ధరల పెరుగుదల ఉండదని ప్రకటించినప్పటికీ మరోవైపు ఆ ప్రకటనకు విలువ లేకుండానే భారీ మొత్తంలో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచేశారు.

### మొదట కృత్రిమ. కొరత... ఆపై ధరల మోత...

ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ యుద్ధ కారణంగా పెట్రోల్ డీజిల్ కొరత ఉందని నమ్మిస్తూ వినియోగదారులను భ్రమలో పెట్టి బంకు యజమానులు కావాలని కృత్రిమ కొరత సృష్టించి సకాలంలో పెట్రోల్ డీజిల్ బంకులకు అందించకుండా నో స్టాక్ బోర్డు పెట్టే విధంగా చేసి వినియోగదారుల కు భయభ్రాంతులకు గురి చేశారు. కొరత సృష్టించడంతో దొరకదు అనే భయంతో చాలామంది అవసరానికంటే ఎక్కువగా కొనుగోలు చేయడం వల్ల మార్కెట్లో డిమాండ్ పెరిగింది. డిమాండ్ ను ఆసరా చేసుకుని చమరు కంపెనీల ను అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచేసిందని రాజకీయవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాగా వాహనదారులు ఆటో కార్మికులు ఈ పెంపుదలతో తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల పట్టణాల్లో ఆటో కార్మికుల పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్న క్రమంలో డీజిల్ ధరల పెరుగుదలతో ఆర్థికంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు.ఆర్టీసీకి రోజుకు లక్ష రూపాయలు భారం. నల్లగొండ పీజయన్ లో




ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు డిపోల పరిధిలో ప్రతిరోజు లక్ష రూపాయలు అదనంగా భారం పడనున్నదని ఆర్టీసీ అధికారులు వాపోతున్నారు. రీజియన్ మొత్తంలో మొత్తం 70 8 బస్సులు ఉండగా 179 ఎలక్ట్రికల్ బస్సులున్నాయి ప్రతిరోజు 30 వేల కిలోమీటర్లు రాకపోకలు జరుపుతున్నారు. పెరిగిన డీజిల్ ధర నల్లగొండ రీజియన్ రోడ్డు రవాణా సంస్థ పై నెలకు 30 నుంచి 40 లక్షల రూపాయల భారంపడే అవకాశాలు ఉన్నాయి.

### పొంచి ఉన్న ప్రమాదం..

భారీగా డీజిల్ ధరలను చమరుకంపెనీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు, ప్రైవట్ పాఠశాలల స్కూల్ బస్సులు, ప్రవేట్ ట్రావెల్స్ ధరలను పెంచడానికి అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం పేరుతో అవసరం లేకున్నా ఇప్పటికే చాలా వస్తువులపై ధరలు పెంచి మోత మోగుస్తున్న క్రమంలో డీజిల్ ధరల పెంపు సాగు చూపి నిత్యవసర ధరలు పెంచుకోవడానికి మార్గం సులువైందని ప్రజలు పేర్కొంటున్నారు. రైతాంగం పై నిత్యవసర వస్తువులపై, మెడిసిన్ పై, భారాలు పడకుండా ప్రభుత్వం చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పని మనుషుల నియామకంలో అప్రమత్తంగా ఉండాలి

**- ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు**

**మోత్కూరు, మే 15 (వార్త వేదిక సూర్య):** ప్రతి ఇంట్లో పనిమనుషులు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్‌లు, కుక్‌లను నియమించుకునే సమయంలో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా వ్యవహరించాలని మోత్కూరు ఇన్ స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత దృష్ట్యా విడుదల చేసిన అవగాహన సూచనలను ఆయన వివరించారు. ఇండ్లలో పనిమనుషులను నియమించే ముందు వారి పూర్తి వివరాలు, ఆధార్, ఫోటో, శాశ్వత చిరునామా,మొబైల్ నెంబర్లు సేకరించి ధృవీకరించుకోవాలని కోరారు.ఇతర రాష్ట్రాలు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని నియమించే క్రమంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానాస్పద అనుకుంటే సమీప పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిదన్నారు .ఇళ్లలోని నగదు, బంగారం, విలువైన వస్తువుల సమాచారం అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన, కదలికలు గమనించిన వెంటనే డయల్ 100,112కు సమాచారం అందించాలని కోరారు.ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పొరుగువారితో పరస్పర సమాచారాన్ని కొనసాగించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు..ప్రజల అప్రమత్తతే కుటుంబ భద్రతకు ప్రధాన ఆధారమని, పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్ స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి మృతి



**మోత్కూరు, మే 15 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు బద్దం.రాంరెడ్డి (90) శుక్రవారం అకాల మృతి చెందారు. రాంరెడ్డి మొదట సిపిఐ పార్టీలో చాలాకాలం పనిచేసి ఆ తదుపరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాంరెడ్డి గతంలో సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో దాదాపు 30 ఏళ్లుగా చురుకుగా పనిచేస్తున్నారు.ఆయన ఆకాల మృతి పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, డిసిసి కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు స్థానిక నాయకులు బయ్యని రాజు, మందుల సురేష్,సజ్జనం పాండు సంతాపం వ్యక్తం చేశారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన





**మోత్కూరు, మే 15 (వార్త వేదిక సూర్య):** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రరీ డే. కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. గ్రంధాలయాలను వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయని మత్స్యగిరి తెలిపారు.నెలరోజుల లైబ్రరీ డే (గ్రంథాలయంలో ఒకరోజు) కార్యక్రమంలో ప్రతిరోజు హాజరై పుస్తక పఠనం చేసిన విద్యార్థులకు రూ 2500 నగదు అందించి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లకు దూరంగా ఉండెలా పుస్తక పఠనానికి దగ్గర చేసి గ్రంథాలయానికి పంపించాలని కోరారు. అనంతరం పలువురు వ్యక్తులు మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో ఒకరోజు కార్యక్రమం చైర్మెన్ మత్సగిరి చేపట్టడం స్ఫూర్తి దాయకమని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ప్రజాభారతి పూర్వ ప్రధాన కార్యదర్శి తోగిటి మనోహరా చారి, గ్రంథాలయం అభివృద్ధి కమిటీ వైస్ చైర్మెన్ పోచం బిక్షపతి, కార్యదర్శి జంగ నాగయ్య, కోశాధికారి కప్పేయాకేష్, డైరెక్టర్లు ఎం.డి. రఫీ, రేణిగుంట్ల ప్రణతి, పోలోజు శేఖరాచారి, పాఠకులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, గ్రంథాలయం ఇంచార్జి చిలకమర్రి బాబుచారి, ప్రభాకర్, సోమలింగం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన



**రామన్నపేట మే 15,(వార్త వేదిక సూర్య) :** రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రాపోలు ఉపేందర్ కుమార్తె రాపోలు అంజని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జి ఏం ఎల్ టి గ్రూపులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంగా 971 మార్కులు సాధించినందుకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థినికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. విద్యలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఎల్లవేళలా తమ వంతు సహకారాలు ఉంటాయని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటెల్లి శ్రీనివాస్, రాపోలు ఉపేందర్,బోదాసు రవి తదితరులు పాల్గొన్నారు.

# కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కు వినతి

- కొండపైన దుకాణాలను టెండర్లు వేస్తే రూ. 20 నుండి 30 కోట్లు ఆదాయం వస్తుంది
- ఈ నెల 31న కొండపైన దుకాణాల కాలపరిమితి ముగుస్తుంది
- దేవస్థానానికి గండి కొడుతున్న కొండపైన వర్తక సంఘం యాదాద్రి పరిరక్షణ కమిటీ

**యాదగిరిగుట్ట మే 15 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం పేరిట దేవస్థానానికి సంవత్సరానికి 10 దుకాణాలకు కేవలం రూ.1 కోటి 68 లక్షల మాత్రమే చెల్లిస్తున్నారు. అదే ఒక సెల్ ఫోన్ కౌంటర్ టెండర్ వల్ల సంవత్సరానికి రూ. 2 కోట్ల 22 లక్షల పైగా దేవస్థానానికి ఆదాయం సమకూరుతుంది. ఇదేవిధంగా ఇతర టెండర్లలో కోట్లలో ఆదాయం వస్తుంది. దేవస్థానంలో ప్రతి టెండర్లు ఒక సంవత్సరం కాల పరిమితితో కొత్తవారికి ఉపాధి వ్యాపార అవకాశాలు కల్పించి దేవస్థాన ఆదాయాన్ని అభివృద్ధితోపాటు భక్తుల సౌకర్యాలు పెంచే ప్రణాళిక చేయాలి. ఒక్కరే దేవస్థానంలో దుకాణాలను కొనసాగించాలనే నియమం లేదు. అందరికీ అవకాశాలు కల్పించే దిశగా టెండర్లు జరగాలి, కొండ కింద అన్నదానం కాంప్లెక్స్ వద్ద వర్తక సంఘం వారికి కేటాయిస్తూ గత ప్రభుత్వం వెసులుబాటుగా నిర్మించిన 112 షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు వేస్తే దేవస్థానానికి ఆదాయం వస్తుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము కొండపైన వర్తక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న 10 దుకాణాలను రద్దుచేసి అదనంగా 30 కొత్త దుకాణాలు టెండర్లు వేయాలని స్థానికులు, వ్యాపారస్తులు, నిరుద్యోగులు, బాధితులు కోరుతున్నారు. ఈనెల 31 నాటికి కొండపైన వర్తక సంఘంలోని దుకాణాలకు గడువు ముగుస్తుంది. కాగా ప్రతి సంవత్సరం దేవస్థానం పరిధిలో టెండర్లకు 3 నెలల ముందే టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ టెండర్ల సమయం దగ్గర పడ్డ ఇంతవరకు టెండర్లు వేయకపోవడం గమనార్హం . కొండపైన దుకాణాలలో ప్రకటనలు జారీ చేస్తూ పాత, కొత్త వారికి అవకాశాలు కల్పిస్తున్నారు. అందులో భాగంగా కొండపై ఉన్న దుకాణాలను కూడా టెండర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికంగా పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల దేవస్థానానికి సుమారు 20 నుంచి 30 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అంతేకాదు కొత్తవారికి అవకాశం దక్కుతుంది. యాదగిరిగుట్టలో దేవస్థానంలో కొండపై



ప్రస్తుతం ఉన్న 112 దుకాణాల కుటుంబాలకి పూర్తి వ్యాపార టెండర్ల హక్కులు లేవు కదా !దేవస్థానంలో ఆదాయం పెరిగితే అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు పెరుగుతాయి. ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసుకొని కొండపైన దుకాణాలు కొనసాగిస్తూ వర్తక సంఘం పేరిట దేవస్థాన ఆదాయాన్ని గండి కొట్టే వారి వల్ల దేవస్థాన అభివృద్ధి సాధ్యమవుతుందా..?? లేక టెండర్ల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వల్ల సాధ్యమవుతుందా ..?? కొండపై ఉన్న షాపులను టెండర్లు వేస్తే వేలాది నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు ఉపాధి కలుగుతుంది. అంతేకాదు కొండ కింద అన్నదానం కాంప్లెక్స్ వద్ద వర్తక సంఘము వారికి కేటాయిస్తూ గత ప్రభుత్వం వెసులుబాటుగా నిర్మించిన 112 షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు వేస్తే దేవస్థానానికి ఆదాయంతో పాటు వేలాది స్థానిక నిరుద్యోగుల కుటుంబాలకు మేలు జరుగుతుంది.

తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపార, ఆర్థిక దోపిడిని అరికట్టాలంటే కొత్త వారికి అవకాశాలు కల్పించాలనేది స్థానిక ప్రజలు, నిరుద్యోగులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, ఆరేస్వామి, బండ రామస్వామి, దండ బోయిన వీరేష్, బండి వాసు, కర్రే ప్రవీణ్, బండి అనిల్, కొన్నే సంజీవ, గుండ్లపల్లి లింగం, కల్వకొలను సతీష్, స్వర్గం నరేష్, సుదగాని శివ తదితరులున్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 349
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం, మే 16, 2026

# ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



**మోత్కూరు, మే 15 (వార్త వేదిక సూర్య):** రైతులు ఆరుగాలం పండించిన నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం దుర్మార్గమని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజిపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అకాల వర్షాలు అవకాశం ఉందని, రైతులను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, రాష్ట్ర నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా గుంటి మహేష్



**తుర్కపల్లి,మే 15 (వార్త వేదిక సూర్య):** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా గుంటి మహేష్ ఎండోమెంట్ ఆఫీసర్ నిఖిల్ ఆధ్వర్యంలో దేవస్థాన బోర్డు సభ్యులు వేముల లక్ష్మి దశరథ ,కల్లూరి వాసుదేవ రెడ్డి కొడపాక మహేష్ , పల్లెపాటి కర్ణాకర్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఛైర్మెన్ గుంటి మహేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నాపై నామ్మకంతో ఈ పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రమాకాంత్ శర్మ,మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను, వార్డు సభ్యులు అక్షిత మహేష్, నారా నాగరాజు,రాగుల మహేశ్వరి మల్లేష్,పల్లెపాటి అనిల్,కల్లూరి శ్రీనాథ్, గుంటి లావణ్య నాగరాజు, గ్రామ పెద్దలు కల్లూరి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గండు బస్వయ్య యాదవ్,గుంటి ఐలయ్య, రాములు,నారా నర్సింహా, కర్రే రాజు ,కందుకూరి నరేష్ ,వేముల లక్ష్మి నర్సయ్య,లక్ష్మయ్య కొడపాక పాపయ్య, బిక్షపతి చిలివేరు రవి, కల్లూరి వెంకట్ రెడ్డి,మనుపటి బిక్షపతి,వెంకట్ స్వామి,చంద్రమౌళి, సుధాకర్, దేవేందర్ ,శ్రీను ,దత్తయిపల్లి సర్పంచ్ కర్ణాకర్,ఉప సర్పంచ్ కిషన్,గ్రామ శాఖ మల్లేష్ దేవరుప్పుల ఐలయ్య, గుంటి మల్లేష్ ,వెంకటేష్, కర్ణాకర్ ,గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలలో నిరంతరాయంగా మంచినీటి సరఫరా జరగాలి

– అదనపు కలెక్టర్ భాస్కరరావు



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ),మే 15 వార్తా వేదిక సూర్య :** మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ మరమ్మతులు, నీటి నిల్వలు, పంపింగ్ వ్యవస్థను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించి, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న

# పనులను నిర్ణీత సమయాల్లో పూర్తి చేయాలి

▸▸ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), మే 15 వార్తా వేదిక సూర్య :** కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ అనురాగ్ జయంతి, ఐఏఎస్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా మరియు టి జి ఎం ఎస్ ఐ డి సి శాఖల పనితీరుపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో ప్రతేక్య సమీక్ష చేపట్టారు.

సమావేశంలో ఆరోగ్య కేంద్రాల ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్, టి–హెచ్ యు బి ద్వారా నిర్వహించిన దయాగ్నస్టిక్ పరీక్షలు, ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ వర్క్స్, చట్టబద్ధ సమావేశాల పెండింగ్, గర్భిణి స్త్రీల నమోదు మరియు 3 మరియు 4 ప్రభుత్వ హాస్పిటల్ చెక్ అప్స్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల వివరాలు, టిబి గుర్తింపు లక్ష్యాలు, ఎన్ సి డి స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఆర్ బి ఎస్ కే నివేదిక తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. అదేవిధంగా జి జి హెచ్, ఏరియా ఆసుపత్రులు మరియు సి హెచ్ సి ం నుండి ఓపి, ఐపి, డెలివరీలు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మహిళ, టి ఐ ఎఫ్ ఎఫ్ ఎ స్కాన్లు, పరికరాల లోపాలు, రియాజెంట్స్ కొరతలు తదితర వివరాలను సేకరించవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఎన్ సి డి కార్యక్రమంలో తక్కువ పనితీరు ఉన్న కేంద్రాల్లో స్క్రీనింగ్‌ను పెంచాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ వర్క్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని టి జి ఎం ఎస్ ఐ డి సి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపిక చేసిన కేంద్రాల్లో ఎన్ క్యూ ఏ ఎస్ ప్రిపరేషన్‌ను పూర్తిచేసి, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు కనీసం 80% స్కోర్ సాధించాలన్నారు. జూన్ నెలలో జరిగే స్టేట్ అసెస్‌మెంట్‌కు ముందు అన్ని ఎంపిక చేసిన కేంద్రాల్లో ఇంటర్నల్ అసెస్‌మెంట్ పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్ బి ఎస్ కే టీమ్స్ ద్వారా కౌమార బాలికలలో అనీమియా స్క్రీనింగ్ నిర్వహించాలని, మరియు విద్యా సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక ముందస్తుగా తాయారు చేయవలసిందిగా సూచించారు. అలాగే జిల్లాలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, జిల్లా వారీగా క్యాన్సర్ స్క్రీనింగ్ వివరాలు మరియు క్యాన్సర్ వ్యాధి గ్రస్తుల సంఖ్యపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.యదాద్రి భువనగిరి జిల్లా లో నర్సింగ్ కాలేజీ, యాదగిరిగుట్టలోని 100 పడకల ఆసుపత్రి, చౌటుప్పల్ సిహెచ్సి, రామన్నపేట సిహెచ్సి, భువనగిరి జి జి హెచ్ లో కొనసాగుతున్న సివిల్ వర్క్స్‌ను నిర్ణీత గడువుల్లోనే వేగవంతంగా పూర్తి చేయాలన్నారు, పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ ఎటువంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని టీజీ ఎం ఎస్ ఐ డి సి, ఈ ఈ, అధికారులను కలెక్టర్ గారు ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. మనోహర్ గారు, డి సి హెచ్ ఎస్ డా. ఎం.ఎస్. చిన్న నాయక్ , జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. పాండు నాయక్ గారు, సిహెచ్సి ఆలేర్ డా. స్వప్న రాథోడ్ గారు, సిహెచ్సి రామన్నపేట డా. శ్వేత ప్రియాంక గారు, టీజీ ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు అన్ని వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



**మోత్కూరు, మే 15 ( వార్త వేదిక సూర్య):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదమని కరాటే గ్రాండ్ మాస్టర్ పీ బాలరాజు, మోత్కూరు సీఐ సి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ కఆధ్వర్యంలో కరాటే జూడో క్రీడలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు కరాటే బెల్టుల ప్రధానోత్సవం అందజేశారు. ఈ పోటీలను కరాటే గ్రాండ్ మాస్టర్ పీ బాలరాజు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే జూడో నేర్చుకోవడం వలన మంచి ఫిట్ నెస్ తోపాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కీడలతో క్రమశిక్షణ నేర్పుతుందని ప్రధానంగా అమ్మాయిలు కరాటే జూడోలు మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. అనంతరం .జడ్పిహెచ్ఎస్ హెచ్.ఎం.అరవింద రాయుడు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు పాల్గొని కరాటే జూడో నేర్చుకొని జిల్లా, రాష్ట్ర,జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చి మన మోత్కూరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కరాటే బెల్టులను అందజేశారు


ఎం.అద్వైత, బి.శ్రీమాన్.బి.రేణు శ్రీ. బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ సాధించారు. ఎం.విమల, శ్రీ బి శ్రీరామ్, .బి శ్రీలత,బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించారు ఎల్ శ్రీశాన్వి,. పీలేక్షశ్రీ. దితనుశ్రీ.,డిఅనుశ్రీ,. కే శ్రేయాన్స్. ఎన్ అయాన్స్. బ్రౌన్ బెల్టులు సాధించారు ఏ.అంజిత్ కుమార్ ,ఏ.సిరివెన్నెల. పరుపులు బెల్టులు సాధించారు. డి.శివప్రసన.బ్లూబెల్ట్ సాధించారు. కే. కిస్మన్.కే.కీర్తి. పి .ఆద్విక్.గ్రీన్ బెల్ట్ లు సాధించారు.. జి లోహిత్ .ఆరంజ్ బెల్టు సాధించారు.ఎస్. నిత్య. ఎస్ .సాయి గణేష్. వై. దేవాన్షిత. వై .హర్షిత్ కుమార్. ఏ.సాన్వికి ఏ .హరి సాయి. ఆర్ .యశ్వంత్. ఆర్. చరణ్.లు బెల్టులు సాధించారు ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ కనుక రాజు .కోచ్ లు బుర్ర సంతోష్, చొల్లేటి నరేష్.పోచం మచ్చేందర్. పుల్కరపు నిఖిల్ ఊర మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# జామచెట్లబావి కొండాపురం రోడ్డు పనులు పూర్తి చేయాలి

**మోత్కూరు, మే 15 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని జామ చెట్ల బావిబి కొండాపురం వెళ్ళే రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బారాస జిల్లా నాయకులు బందెల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో గుంతలు మాయంగా ఉన్న ఈ రోడ్డు బి.టి. రోడ్డు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ కేవలం కంకర పోసి పనులను మధ్యలోనే నిలిపివేశారని ఆరోపించారు. ఆ కంకర రోడ్డు పై ప్రయాణించాలంటే వాహనదారులు అదుపుతప్పి కింద పడి త్రీవంగా గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలోనే ఆపివేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతోపాటు,రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన అన్ లోడింగ్ చేయాలి





**మోత్కూరు, మే 15 (వార్త వేదిక సూర్య):** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని లారీలకు త్వరితగతిన అన్ లోడింగ్ చేయాలని ఎంపీఓ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ధనలక్ష్మి, రామకృష్ణ వాట్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఐకెపి నుంచి ధాన్యం సేకరణ, లారీలు లోడింగ్ ప్రక్రియ, రిజిస్టర్ నిర్వహణ లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు యజమాన్యాలతో మాట్లాడుతూ రోజుకు ఎన్ని లారీలు వస్తున్నాయి, కూలీలు అందుబాటులో ఉంటున్నారా..రోజు వారి ధాన్యం సేకరణ అంశాలపై ఆరా తీసినట్లు తెలిపారు. రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని వెను వెంటనే అన్ లోడింగ్ చేయాలని మిల్లర్ల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, రామకృష్ణ రైస్ మిల్లు యజమానులు టి. శ్రీనివాస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**